01 page 16_01 page 16.qxd 15-03-2026 PM 11:04 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
16 మార్చి 2026 సోమవారం పేజీలు 4

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి.. ప్రత్యేక దృష్టి

: అవుకుమెట్టలో గుర్తించిన భూములను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :

పట్టణంలోని అవుకుమెట్ట ప్రాంతంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కోసం గుర్తించిన భూములను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి ఇళ్ల స్థలాల కోసం అనువైన భూములను గుర్తించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎస్సార్ బీసీ భూములు, వెంకటేశ్వరస్వామి

ఆలయానికి మరియు దేవాదాయ శాఖకు చెందిన ఇతర భూములను పేదల ఇళ్ల స్థలాల పంపిణీకి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఎమ్మార్వో బత్తుల నారాయణరెడ్డి ఇప్పటికే ఈ భూములను గుర్తించినట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖకు ప్రత్యామ్నాయంగా ఇతర భూములను కేటాయించే ప్రక్రియ కూడా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. భూముల బదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీని వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే కాలనీ అభివృద్ధి చేసి దాదాపు 3,500 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ డీఈఈ నాగ శ్రీనివాసులు, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ బాలచంద్రుడు, ఎస్సై కల్పన, వీఆర్వో ప్రసాద్, పోలీసులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటిపూట.. బడులు..!

ఈనెల 16 నుండి ఏప్రిల్ 23 వరకుఉదయం 7:45 నుంచి 12 30 వరకు

రాష్ట్రంలో భానుడు.. ఉగ్రరూపం దాల్చుతున్నాడు. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 నుంచే ఎండ తీవ్రత పెరుగుతోంది. ఉదయం 10 గంటల తర్వాత కర్నూలు సహా వివిధ జిల్లా కేంద్రాల్లోని రహదారులపై జన సంచారం తగ్గుతోంది. ఓ వైపు ఎండ వేడి, మరోవైపు తీవ్రమైన ఉక్క పోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త :

ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈనెల 16 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పని దినమైన ఏప్రిల్ 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించుకోవచ్చునని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లు ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని అన్నారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు కూడా కచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఎవరికీ మినహాయింపు ఉండదని.. మధ్యాహ్నం తర్వాత స్కూళ్లు తెరిచి ఉండటానికి వీల్లేదని అధికారులు స్పష్టం చేశారు.ఇక ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి.. వేసవి సెలవులపై కూడా విద్యా శాఖ కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ 23 స్కూళ్లకు చివరి పని దినం కాగా.. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్రంలోని అన్ని గవర్నమెంట్, ప్రైవేటు స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రారంభం అవుతాయని తెలిపింది. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ 12న తిరిగి తరగతులు పునఃప్రారంభం కానున్నట్లు విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి విద్యార్థుల సైతం మధ్యాహ్నం వరకే పాఠశాల అనడంతో ముగింత ఉత్సాహంతో ఉన్నారు ఏది ఏమైనా మండుతున్న ఎండల నుంచి విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

అడుగడుగునా.. జల చౌర్యమే..!

- **అక్కడ.. కింది స్థాయి అధికారిదే హవా..!**
- **చెయ్యి తడపనిదే.. తూములు తెరుసుకోవు**
- **కొరవడిన నీటి పారుదల అధికారుల పర్యవేక్షణ**
- **ఇబ్బందుల్లో దిగువ కాలువ రైతులు**

తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్ డివిజన్ పరిధిలోని ఆయకట్టు రైతులు సాగు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పంటలు చేతికొచ్చే సమయంలో సాగు నీటి ఇబ్బందులు ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఇక్కడి నీటి పారుదల అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 4 7దగ్గర బార్డర్ నుంచి అరకొరగా వచ్చే నీటితో కలిపి గాజుల దిన్నే ప్రాజెక్టు నుంచి ప్రతి 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించుకొని నీటి సరఫరా చేస్తున్నా ఆ నీరు అంతా ఆయకట్టు రైతులకు అందడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. తమ నీటిని నాన్ ఆయకట్టు రైతులకు సాగు నీటని సమృద్ధిగా అందిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోడుమూరు,మార్చి 15, ప్రభాతవార్త :

కోడుమూరు సబ్‌డివిజన్ ద్వారా అందించే సాగు నీటి సరఫరాలో అడుగడుగునా జల చౌర్యమే జరుగుతోంది. కాల్వల గుండా ఎక్కడ చూసినా కాల్వలపై ఆయిల్ మోటార్లు వేసుకొని యథేశ్చగా అక్రమంగా సాగునీటిని వినియోగిస్తున్నా వాటిపై నీటి పారుదల అధికారులు నామమాత్రంగా కూడా చర్యలు తీసుకోవడం లేదన్న విషయం అక్కడ కనిపించే ఆయిల్ మోటార్లే ప్రత్యక్ష నిదర్శనం అనే చెప్పాలి. ఇలా సాగు జల చౌర్యంపై ఇక్కడ పనిచేసే నీటి పారుదల అధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్ల చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు అందని ద్రాక్షగా మారందని చెప్పతప్పదు. ఇక్కడ జరుగుతున్న జల...

• వివరాలు 2లో

శ్రీశైలంలో నేటి నుండి..

ఉగాది మహోత్సవాలు

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి15,ప్రభాతవార్త :

శ్రీశైలక్షేత్రంలో నేటి నుండి ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి.16వ తేది నుండి 20వ తేది వరకు ఐదు రోజులపాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివార్లకు విశేషార్చనలు,మహాశక్తి స్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవివారికి ప్రత్యేక పూజలు,శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు,శ్రీఅమ్మవారికి విశేష అలంకరణలు,ఉగాది పర్వదినం ముందురోజైన 18వ తేదిన ప్రభోత్సవం,వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశం,ఉగాదిపర్వదినం రోజున పంచాంగశ్రవణం, రథోత్సవం మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

16వ తేది బృంగివాహనసేవ - మహాలక్ష్మి అలంకారం
17వ తేది కైలాసవాహనసేవ - మహాదుర్గ అలంకారం
18వ తేది ప్రభోత్సవం,నంది - మహాసరస్వతీ అలంకారం వాహనసేవ,వీరాచార విన్యా - సాలు,అగ్నిగుండ ప్రవేశం
19వ తేది ఉగాది పర్వదినం, - శ్రీరమావాణిసేవిత రాజరాజేశ్వరి అలంకారం పంచాంగ శ్రవణము,రథోత్సవం
20వ తేది పూర్ణాహుతి,ఆశ్వవాహనసేవ -శ్రీభ్రమరాంబాదేవి నిజాలంకరణ(ఆలయ ఉత్సవం) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

సోలార్ ప్లాంట్‌లో..

వరుస విధ్వంసాలు..!

- **పోలీసులకు సవాల్ విసురుతున్న దుండగులు ..**
- **పలుమార్లు సోలార్ వైర్లు ,150కి...పైగా ప్యానళ్ల ధ్వంసం ..**
- **రూ15 లక్షలకు పైగా ఆస్తి నష్టం .. విచారణ చేపట్టిన పోలీసులు**

ఎమ్మిగనూరు టౌన్,మార్చి 15 ప్రభాతవార్త :

ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామ పరిధిలో ఉన్న సోలార్ పవర్ ప్లాంట్‌లో వరుసగా జరుగుతున్న విధ్వంస ఘటనలు కలకలం రేపుతున్నాయి. దాదాపు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సోలార్ ప్లాంట్ గత పది సంవత్సరాలుగా 30 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేస్తోంది. ఈ ప్లాంట్‌లో కడివెళ్ల గ్రామానికి చెందిన దాదాపు 50 మంది వరకు స్థానిక యువకులు ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ సోలార్ ప్లాంట్‌లో సుమారు రూ.2 లక్షల విలువ చేసే విద్యుత్ వైర్లు రెండు సార్లు చోరీకి గురయ్యాయి. అయితే ఆ సమయంలో యాజమాన్యం ఈ ఘటనను అంతగా పట్టించుకోలేదని సమాచారం. అనంతరం ఇదే సంవత్సరం ఫిబ్రవరి 27 వ తేదీన దాదాపు 40కి పైగా సోలార్ ప్యానళ్లను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. దీంతో అప్రమత్తమైన యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టారు. అయితే మరల మార్చి 12 వ తేదీన అంటే 15 రోజుల వ్యవధిలోనే 62కి పైగా సోలార్ ప్యానళ్లను అదే విధంగా పగులకొట్టడం జరిగింది. దీంతో పోలీసులు కఠినంగా స్పందించి సోలార్ ప్లాంట్‌లో పని చేస్తున్న ఉద్యోగులఅందరిని స్టేషన్‌కు పిలిపించి విడతల వారీగా విచారణ నిర్వహించారు.నేరం చేసిన వ్యక్తిని తెలిసి దాచిపెడితే మీపై కూడా చర్యలు తప్పవు అంటూ పోలీసులు హెచ్చరించి పంపించారు. అయితే దీనిని సవాలుగా తీసుకున్న దుండగులు మరునటి రోజే మళ్లీ 34 కి పైగా సోలార్ ప్యానళ్లను పగులకొట్టి పోలీసులకు సవాల్ విసిరినట్లు తెలుస్తోంది.ఈ ఘటనల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమై గట్టిగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ విధ్వంసానికి పాల్పడిన వ్యక్తులు ఎవరు, దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. సోలార్ ప్లాంట్‌లో ఇప్పటి దాకా 15 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు సోలార్ మేనేజర్ నాగరాజు ప్రభాతవార్తకు తెపిపారు.సోలారులో ఇలాంటి ఘటనలు జరగటానికి ఇంటి దొంగల పనేనని,అలాగే సోలార్ ఉద్యోగ ఆధిపత్య పోరు,ప్యానళ్ల క్లినింగ్ వెండర్ల కోసమై ఉండవచ్చని స్థానిక గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.ఇలాంటి ఘటనల వలన ఊరికి చెడ్డపేరు వస్తుందని పోలీసులు దీనిపై విచారణ చేపట్టి దుండగులను ఖఠినగా శిక్షించి కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశాంతంగా.. అక్షరాంధ్ర పరీక్షలు

అక్షరాంధ్ర పరీక్షకు 99.98 శాతం హాజరు

: పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఏ.సిరి

కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త :

అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. ఆదివారం కర్నూలు నగరంలోని శ్రీరాం నగర్‌లో ఉన్న నగర పాలక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అక్షరాంధ్ర పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ విధానాన్ని పరిశీలించి, అభ్యాసకులు పరీక్షలను బాగా రాస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 1,62,235 మంది అభ్యాసకులకు గాను 1,62,204 మంది పరీక్షలకు హాజరయ్యారని, దీంతో హాజరు శాతం 99.98గా నమోదైందని తెలిపారు. ఇప్పటికే అభ్యాసకులు రాసిన పేపర్లను సరిచేసి మార్కులు నమోదు చేసి యాప్‌లో అప్లోడ్ చేసే ప్రక్రియ

కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిది : మంత్రి ఫరూక్

నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధిః

పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్‌టాకీస్) నందు 29 మంది లబ్ధిదారులకు రూ.33,57,000ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణి చేశారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం

విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయస్థితిలో ఉన్నా లేదా ఆరోగ్యపరంగా ప్రాణాలమీదకు వచ్చినప్పుడు అత్యవసర అపరేషన్లకు కావాల్సిన డబ్బులు లేకపోవడం వారి స్తోమతకు మించి ఖర్చుచేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి అవేదన విని సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాధ్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ కామిని మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

పంటకాల్వలో పేరుకుపోయిన..పిచ్చిమొక్కలు..!

- చివరి ఆయకట్టుకు నీరు అందేదేలా..!? -ఆందోళనలో రైతన్నలు

రుద్రవరం మార్చి 15, ప్రభాతవార్తః

తెలుగుగంగ, ఉప కాల్వల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో సాగునీరు సక్రమంగా పారడం లేదు. దీంతో చివరి ఆయకట్టు రైతులు సాగుచేసిన పంటలకు సాగునీరు పారక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలా వుంటే మాకు సాగునీరు ఎలా అందుతుందని రైతులు వాపోతున్నారు. రుద్రవరం మండలంలో తెలుగుగంగ ప్రధాన కాల్వ కింద 16 నుంచి 24 వరకు ఉపకాల్వల ద్వారా వివిధ పంటలకు రైతులు సాగునీరు పారించుకుంటున్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన పంటకాల్వల్లో పిచ్చిమొక్కలు పెరిగి నీరు సక్రమంగా పారడం లేదు. దీంతో వివిధ పంటలకు సాగునీరు అందక రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మండలంలోని ఆర్ నాగులవరం గ్రామసమీపంలో వున్న 22 ఉప కాల్వలో పిచ్చిమొక్కలు పెరిగి రైతులకు సాగునీరు సక్రమంగా అందడం లేదు. ప్రతిఏడాది గంగ అధికారులు పంటకాల్వల్లో పూడికపనులు చేపట్టకపోవడంతో నీరు సక్రమంగా పారడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా తెలుగుగంగ అధికారులు స్పందించి పంటకాల్వల్లో పెరుకుపోయిన చెత్తా చేదారాన్ని తొలగించి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గ్యాస్..కష్టాలు..!

- **హోటళ్లపై ఇప్పటికే తీవ్ర ప్రభావం**
- **రానున్న పండుగలో సమస్యలేనా...**
- **కరెంటు స్టవ్ లు, కట్టెల పొయిలకు డిమాండ్**
- **పరిస్థితి అదుపులో ఉందంటున్న అధికారులు**

గ్యాస్ కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.. గ్యాస్ అందుబాటులోనే ఉందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. నమ్మశక్యం కావడం లేదు. ప్రధానంగా కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిపివేయడమే.. అందుకు నిదర్శనం. ఇక డొమెస్టిక్ సిలిండర్ల విషయంలోనూ కొరత ఉంది. ఆ కొరతపై బ్లాక్ మార్కెట్ ప్రభావం.. మరింతగా కష్టాలు తెస్తోంది. యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత చాలా రంగాలపై ప్రభావం చూపుతోంది. ప్రాథమికంగా ఆహార రంగంలో గ్యాస్ సమస్య భరించలేని స్థాయికి వచ్చింది. అధికారులు చెబుతున్నట్లు సమస్య పరిష్కారం అవుతుందా.. మరింత జటమవుతుందా..

కర్నూలు మార్చి 15 ప్రభాతవార్త :

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దేశంలో వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొర తనెలకొన్న సంగతి తెలిసిందే. దీని ప్రభావం హోటళ్లు, హాస్టళ్లపై తీవ్రంగా పడింది. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా కొంతమంది వ్యాపారాలు మూసేసుకోగా.. మరికొందరు టిఫిన్ రేట్లు పెంచారు. ఇంకొంతమంది పాతకాలం కట్టెల పొయ్యిలవైపు మళ్లారు. అయితే యుద్ధం కారణంగా ఇంతమంది ఇబ్బందులు పడుతున్నా.. మరికొందరికి మాత్రం అనూహ్యంగా డిమాండ్ తెచ్చిపెట్టింది. మంచి అవకాశాలు కల్పిస్తోంది. ఎల్పీజీ గ్యాస్ కొరత ప్రభావం ఇప్పుడు క్రమంగా క్యాటరింగ్ పరిశ్రమపైనా పడుతోంది. హోటళ్లు, హాస్టల్స్ వంటి వాటితో పాటుగా క్యాటరింగ్ పరిశ్రమలో కూడా ఇబ్బందులు మొదలయ్యాయి. పండుగల సీజన్ వచ్చేసింది. ఉగాది, శ్రీరామనవమి, రంజాన్ ఇలా వరుసగా పండుగలు ఉన్నాయి. వాటితో పాటు పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. అయితే ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా శుభకార్యాలలో విందులు ఏర్పాటు చేయడానికి క్యాటరర్లు ఇబ్బందులు పడుతున్నారు. తెలుగు వారి పండుగలు, శుభకార్యాలు అంటే పిండివంటలు, వంటకాలు హోరెత్తాల్సిందే. మెనూలో ఎన్ని రకాల వంటకాలు ఉంటే తమకు అంత గౌరవం అనేలా తెలుగు ప్రజలు భావిస్తుంటారు. ఇప్పుడు ఇదే క్యాటరర్లకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. భారీ ఎత్తున వంటకాలు సిద్ధం చేయాలంటే వంట గ్యాస్ కావాల్సిందే. అయితే వంట గ్యాస్ సరఫరాలో నెలకొన్న ఇబ్బందులతో శుభకార్యాలలో క్యాటరింగ్ సేవలు అందించేందుకు క్యాటరర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా తమ కార్యకలాపాలను తగ్గించుకోవాల్సి వస్తోందని, లేదంటే సేవలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వస్తోందని క్యాటరింగ్ కంపెనీలు చెబుతున్నాయి. గ్యాస్ సరఫరాపై నెలకొన్న అనిశ్చితి..

• వివరాలు 2లో

మొబైల్ పేకాట స్థావరంపై..

ఎస్పీ బృందం దాడి

: 5.30 లక్షల రూపాయలు నాలుగు బైకులు స్వాధీనం

ఆదోని క్రైమ్ మార్చి 15 ప్రభాతవార్త :

ఆస్పరి మండలం చిన్నహోతురు పొలిమేర పొలాలలో పేకాట రాయుళ్లు అరెస్ట్ 18 మందినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 5.30 లక్షల రూపాయలు నగదు,8 బైకులు,17సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్న వీరిలో పేకాట నిర్వాహకుడు ఆర్కే రామ కృష్ణ, విరుపాక్షి, నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. కర్నూలు జిల్లా ఎస్పీ టీం ఆస్పరి పోలీస్ స్టేషన్కు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం వీరిపై ఏపీ గ్యాంబ్లింగ్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు తెలిపిన పోలీసులు.

సీడ్ ప్యాక్టరీ పొగతో..ఇబ్బంది పడుతున్న నాల్గు గ్రామాల ప్రజలు..!

: నాల్గు చిమ్నీల నుండి వెదజల్లుతున పొగ : పంట పొలాలు నాశనము అవుతున్నాయంటు రైతులు : ప్రజల అనారోగ్యము బారీన పడకుండాచూడాలంటు ప్రజలు

నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణ శివారులోని ఒక స్పీడ్ ప్యాక్టరీచిమ్నీల నుండి వెలువడుతున్న పొగతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అ ప్యాక్టరీల నాల్గు చిమ్నీల నుంచి వచ్చే పొగ బూడిద వల్ల చుట్టూ పక్కల ఉన్న పంటపొలాలపై పడటంతో పేరుకుపోతుందిన రైతులు వాపోతున్నారు. పొలాలపై పడటమువల్ల కిరణ జన్య సంయోగక్రియ దెబ్బతిని పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలోకి వెళ్లితే హైవేలో ఈ స్పీడు ప్యాక్టరీ ఉంఇ. సీడు ప్యాక్టరీలు నాల్గు చిమ్నీలు నుండి దట్టమైన పొగ వెదజల్లుతుంది నిరంతరాయంగా పొగ రావడముతో ఒక వైపు నేషనల్ హైవే కావడముతో వాహనాలు అదిక సంఖ్యలో వెళుతుంటాయి. కర్నూలు కడప రాయలసీయమ ఎక్స్ప్రెస్ కావడముతో నిరంతరము వాహనాలువెళ్లుతుంటాయి.ఈ పొగ పొగతో వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.ప్యాక్టరీ చిమ్నీలనుండి వెలువడే నల్లటి పొగ చుట్టుపక్కల గ్రామాలపై ప్రభావము చూపుతుంది.గాలిని కలుషితము చేయడమే కాకుంగ పరిసరాల్లో ఉన్న పంట పొలాలపై బూడిద పేరుకుపోతుందని రైతులు అరోపిస్తున్నారు. ప్రదానంగా చాబోలి, సాంబవరము మశీదుపురము అయ్యలూరు, ప్రాంతాల్లో ని సరిహద్దుల్లో పంటలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్యాక్టరీ నుంచి వచ్చే పొగ వల్ల ప్రజలకు శ్వాసకోశ వ్యాదులు, కళ్ల మంటలు ,అలర్జీ, సమస్యలు ఎదుర్కొంటున్నామని అ ప్రాంత వాసులు అంటున్నారు.ప్రదానముగా చిన్నపిల్లలు వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబందనల ప్రకారము సరైన ఫిల్టర్లు కాలుష్య నివారణ చర్యలు చేపట్టడము లేదనే అరోపనలు వినిపిస్తున్నాయి.పగలు రాత్రి, తేడా లేకుండా ప్యాక్టరీ నుండి వచ్చే పొగ వల్ల ఇళ్లలో ఉండలేక పోతున్నామని ఇంటి ముందు బట్టలు అరవేసినా గిన్నెలపైనా నల్లటి పొగ పేరుకుపోతుందని అరోపిస్తున్నారు. అయా గ్రామాలకు చెందిన ప్రజలు ప్యాక్టరీ ముందు పలుమార్లు నిరసన చేసినా పలితము లేక పోవడానికి కారణము అ ప్యాక్టరీ యజమాని మాజీ ప్రజాప్రతినిది కావడమే కారణము అని తెలుస్తోంది. కాలుష్య నియంత్రణ మండలి అదికారులు నంద్యాల జిల్లా అయినా కర్నూలు లోనే అదికారులు ఉండడంతో సమస్యలు చెప్పాలన్నా కష్టంగా మారింది, కాలుష్య నియంత్రణ మండలి అదికారులు రైతుల ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్యాక్టరీ ని సందర్శించి కాలుష్య స్థాయిని పరిశీలించాల్సిన అవసరము ఎంతైనా ఉంది. పొగను నియంత్రించే అత్యాదునిక ఎలక్ట్రోస్టిటిక్ ప్రేసిపిటైలర్లను ఏర్పాటు చేస్తే బాగుటుందని మేదావులు చెబుతున్నారు.మరోవైపు వెంచర్లు పొలాలకు గిరాకీ ఉంటుందటని బావించిన వారికి ప్యాక్టరీ నుంచి వచ్చే పొగ దూళి వల్ల కొనుగోలు లేక యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాలు సైతము వేసిన పంటలపై బూడిద పేరుకుని పోవడముతో పంట దిగుబడలు తగ్గి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ అదికారులు స్పందించి అ ప్యాక్టరీ ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

గ్యాస్..కష్టాలు..!

(మొదటి పేజీ తరువాయి) : కారణంగా అనేకమంది క్యాటరర్లు ఇప్పటికే కొత్త బుకింగ్‌లను అంగీకరించడం మానేశారని క్యాటరింగ్ నిర్వాహకులు చెప్తున్నారు. మరోవైపు వ్యాపారాన్ని కొనసాగించడానికి మరికొంతమంది క్యాటరర్లు పాత కట్టెల పొయ్యిల వైపు మొగ్గు చూపడం ప్రారంభించారు. అయితే కట్టెల పొయ్యిపై వంట చేయటమనేది చాలా సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ఎల్పీజీ గ్యాస్ వంటతో పోలిస్తే కట్టెల పొయ్యిలపై వంట చేయడం ఆలస్యం కావటమే కాకుండా.. శ్రమతో కూడుకున్న ప్రక్రియ. ఇక శుభకార్యాలలో వందలాది మంది అతిథులకు పెద్ద మొత్తంలో వంటకాలు సిద్ధం చేయాలంటే మరింత ఎక్కువ సమయం పడుతుంది. అయినప్పటికీ కొంతమంది క్యాటరర్లు ముందుగా అంగీకరించిన బుకింగ్స్ సేవలు అందించేందుకు వీటివైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే కాకుండా కట్టెల పొయ్యిపై వంటలు వండాలంటే క్యాటరర్లను మరో సమస్య కూడా ఇబ్బంది పెడుతోంది. కట్టెల పొయ్యిని ఉపయోగించి పలు రకాల వంటకాలు వండే చెఫ్‌లు దొరకడం కష్టంగా మారింది. ఇప్పుడు ఉన్నవారికి ఎల్పీజీ గ్యాస్ మీద వంటలు వండటమే అలవాటు కానీ.. పాత కట్టెలపొయ్యిపై వంటలు వండిన అనుభవం ఉన్న వారు తక్కువ. పెళ్లిళ్లు, పండుగల సీజన్ కావటంతో ప్రస్తుతం ఇలాంటి వారికి డిమాండ్ పెరుగుతోందని క్యాటరింగ్ నిర్వాహకులు చెప్తున్నారు.. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఈ సంక్షోభం ముగిసిపోవాలని క్యాటరర్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎల్పీజీ కనెక్షన్లు 161.19 లక్షలు ఉన్నాయని, వాటిలో ఇండేన్ గ్యాస్ 56.86 లక్షలు, హెచ్ పీ 74.11 లక్షలు, భారత్ గ్యాస్ 30.22 లక్షలు ఉన్నాయన్నారు. రోజువారీ ఎల్పీజీ అవసరం 4,000 మెట్రిక్ టన్నులని తెలిపారు. ఈ నెల 15వ తేది అనగా ఆదివారం నాటికి మొత్తం ఎల్పీజీ స్టాక్ లభ్యత 15,699 మెట్రిక్ టన్నులు ఉందన్నారు. అంటే ఇది దాదాపు నాలుగు రోజులకు సరిపోతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. సోషల్ మీడియాల్లో వినియోగదారులను కొందరు తప్పుదారి పట్టిస్తున్నారని, నిరాధారవ్మైన ప్రచారం చేస్తున్నారని అధికారులు మండిపడ్డా. వంట గ్యాస్ దుర్వినియోగం నిరోధించడానికి ఓటీపీ ఆధారిత డెలివరీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ బుకింగ్స్ పర్యవేక్షణ డిస్ట్రిబ్యూటర్ వారీగా, మార్కెట్ వారీగా, జిల్లా వారీగా, సేల్స్ ఏరియా వారీగా, ప్రాంతంవారీగా ఎప్పటి కప్పుడు చేస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి పరిశ్రమలకు బల్క్ ఎల్పీజీ సరఫరా నిలిపి వేశామన్నారు. ఆసుపత్రులు, హాస్టల్స్, ప్రభుత్వ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

అడుగడుగునా.. జల చౌర్యమే..!

(మొదటి పేజీ తరువాయి) : దోపడి వల్ల దిగువ కాల్వ కింద ఆయకట్టు గణనీయంగా తగ్గిపోయిందన్న విషయం సర్వత్రా వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో ఇక్కడ పనిచేసే కింది స్థాయి అధికారి నిర్వాహకం వల్ల ఆయకట్టు రైతులకు సాగు నీటిని అందించడం లేదన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అరకొరగా వచ్చే నీటిని కూడా తమ పొలలాలకు అందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.తాము ముడుపులు ఇవ్వకుంటే తూములను మూయిస్తున్నారని ఆయకట్టు రైతులు పలుమారులు సబ్‌డివిజన్ కార్యాలయం వచ్చి అధికారుల పనితీరుపై బహిరంగంగా ఆరోపణలు చేసిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా నీటి పారుదల అధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న జలచౌర్యంపై చర్యలు తీసుకొని మూసుకున్న తూములను తెరిపించి తమకు సాగు నీటిని అందించాలని రైతులు కోరుతున్నారు.

నాణ్యమైన ఇంధనాన్ని వినియోగదారులకు అందించాలి

కొత్తపల్లి, మార్చి 15, ప్రభాతవార్తః

వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పెట్రోల్ బంకుల నిర్వాహకులకు తెలిపారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని శివపురం గ్రామ సమీపంలో నిర్వాహకుడు లింగస్వామి గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన పె ట్రోల్ బంకు ప్రారంభోత్స వానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతిఒక్కరు స్వయం ఉపాధితో ఎదగాలని వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించాలన్నారు. టీడీపీ సినియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్రయాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు యాదవ్, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, క్లోస్టర్ ఇంచార్జీ అమర్నాద్‌యాదవ్, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

– నేటి నుంచి పది పరీక్షలు ప్రారంభం

కొత్తపల్లి, మార్చి 15, ప్రభాతవార్తః మండలంలో పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని మండల విద్యాధికారి కె నాగరాజు తెలిపారు. నేటి నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు మండలంలో 248 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. పరీక్షల కోసం మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు కొత్తపల్లి జడ్పీహైస్కూల్, గోకవరం జడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేశామన్నారు. మొదటి సెంటర్ నందు కొత్తపల్లి జడ్పీహైస్కూల్ పాఠశాలలో 66 మంది, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 40 మంది, శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ 40 మంది, పాలెంచెరువు ఆశ్రమ పాఠశాల నుంచి 11 మంది మొత్తం 158 మంది విద్యార్థులు కొత్తపల్లి సెంటర్ నందు పరీక్షకు హాజరవుతారన్నారు. అలాగే గోకవరం జడ్పీహైస్కూల్ నందు 24, శివపురం జడ్పీ పాఠవాల నుంచి 24, ముసలమడుగు జడ్పీ పాఠశాల నుంచి 42మంది మొత్తం 90 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతారన్నారు. అలాగే దుద్యాల జడ్పీహైస్కూల్ విద్యార్థులు 52 మంది ఆత్మకూరు సెంటర్ నందు హాజరవుతారన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్రాల్లో విద్యుత్‌తో పాటు 144 సెక్షన్ పోలీస్‌బందోబస్తు ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణిత సమయానికి కేంద్రాల వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు.

అక్షరాంధ్ర ద్వారా చదువునేర్చుకున్నవారికి రాతపరీక్షలు

పాములపాడు, మార్చి 15, ప్రభాతవార్తః

ప్రభుత్వం అక్షరాంధ్ర ద్వారా నిరక్షరాస్యులకు చదువు నేర్పించే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా డిఆర్‌డిఏ పొదుపు మహిళలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ శ్రామికులకు వంద గంటలు రాయడం చదవడం చిన్న కూడికలు, తీసివేతలు వంటివి నేర్పించడం జరిగింది. పాములపాడు మండలంలో డిఆర్‌డిఏ ద్వారా పొదుపు మహిళలు 1600 మంది, ఎన్‌ఆర్‌ఈజీఎస్ శ్రామికులు 800 మంది చదువునేర్చుకోవడం రాయడం పూర్తి అయింది. వీరికి ఆదివారం మండలంలోని అన్నిగ్రామాల్లోని పాఠశాలల్లో ఇని ్వజిలెటర్లుగా అంగన్‌వాడీ టీచర్లు పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షలను మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, ఎంపీడివో చంద్రశేఖర్, అక్షరాంధ్ర మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు, ఏపీఎం ఉమా మహేశ్వరీ, ఏపీవో జయంతిలు వివిధ గ్రామాలను పర్యవేక్షించారు.

సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

– మండల స్పెషల్ అధికారి రహిమాన్

రుద్రవరం, మార్చి 15, ప్రభాతవార్తః సంపూర్ణ అక్షరాస్యతను సాధించేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందని మండల ప్రత్యేక అధికారి రహిమాన్ అన్నారు. ఆదివారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం మరియ మండల పరిధిలోని అయా గ్రామాల్లో నిరక్ష్యరాస్యులకు నిర్వహించిన పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. ఈసందర్బంగా మండల కేంద్రం రుద్రవరంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో నిరక్షరాస్యులైన మహిళలకు నిర్వహించిన పరీక్షకేంద్రాన్ని ఆయన తనిఖీచేసిన అనంతరం మాట్లాడుతూ రు ద్రవరం మండలంలో మొత్తం 3200 మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. ఇందులో వెలుగుపథకంకు సంబంధించి 2200 మంది మహిళలు, ఉపాధి హామి పథకంకు సంబంధించి 1000 మంది మహిళలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికి ఉత్తీర్ణత పరీక్షలు నిర్వహించామన్నారు. ఈపరీక్షల్లో 17 మార్కులు సాధించిన వారికి ప్రభుత్వం నుండి 5వ తరగతికి సమానమైన ఉత్తీర్ణత సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలను 18 సంవత ్సరాల నుండి 55 సంవత ్సరాలలోపు ఉన్నటువంటి నిరక్ష్యరాస్యులైన మహిళలు ఈపరీక్షకు అర్హులన్నారు. ఈపరీక్ష నిర్వహణలో ఎంపీడివో భాగ్యలక్ష్మీ, వెలుగు ఏపీఎం వసంతకుమారి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రషిదాబేగం, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, వెలుగు, ఉపాధి, పొదుపు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక

కర్నూలు విద్య, మార్చి 15, ప్రభాతవార్తః

రాయలసీమ బ్రహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కర్నూలు సంక్షేమ సమైక్య సహకారంతో జిల్లాలో (వి కన్వెషన్ హాల్ నంద్యాల చెక్‌పోస్టు) దగ్గర 10-05-2026న నిర్వహిస్తున్న బ్రహ్మణ రాష్ట్రస్థాయి వివాహ పరిచయ వేదిక కరపత్రాలను అఖిల భారతీయ బ్రహ్మణ కరివేప నిత్యాన్నదా సత్రం కార్యదర్శి డా.వేణుగోపాల్ ధరఖాస్తు పత్రాలను విశ్రాంత ఉద్యోగి తాళ్లపాక నటరాజు అవిస్కరించినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యం కె నాగరాజురావు సుధీర్, వసంతకుమార్, అడిటర్ మోహన్‌రావు, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, జిల్లా నాయకులు కాళీ ప్రసాద్, సుబ్రమణ్య ప్రసాద్, కిశోర్‌కుమార్, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

17న కెవిఆర్ కళాశాల నందు క్యాంపస్ డ్రైవ్

కర్నూలు విద్య, మార్చి 15, ప్రభాతవార్తః

క్లస్టర్‌యూనివర్ సిటి పరిధిలోని కెవిఆర్ మహిళా కళాశాల నందు ఈనెల 17న మధ్యాహ్నం జవహర్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో టాటా ఎలక్ట్రానిక్స్, టీవీఎస్ సుందరం, డైకిన్ ఏసీ కంపెనీ వారు అపరేటర్ పోస్టులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈజాబ్ డ్రైవ్‌లో పాల్గొనదలిచిన యువతీ యువకులు డిగ్రీ, (బికాం, బిబిఏ,బిబిఎం,బిఏ,బిఎస్సీ,బీసీఏ) టెన్తు, ఇంటర్ అర్హత ఉండి అసక్తిగల విద్యార్థులు జిరాక్స్ కాపీలు అఫ్ అల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అధార్ కార్డు జిరాక్స్, రెస్యూమ్ తీసుకొని కెవిఆర్ కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనాలని యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి, జేకేసీ కో ఆర్డినేటర్ మహబూబ్‌లు బాషా తెలిపారు.

లోకాలనేలే జగన్మాత శ్రీ ముత్యాలమ్మవ్వ..

– శ్రీ ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

మద్దికెర, మార్చి 15, ప్రభాతవార్త; గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మవ్వకు ఆదివారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వామకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కోరికలు నెరవేరిన భక్తులు ఆలయం వద్ద అమ్మవారికి బోనాలతో ప్రసాదం సమర్పిస్తారని, ఒడిబియ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. భక్తుల ఆరాధ్య దైవంగా, పిలిస్తే పలికే తల్లిగా శ్రీ ముత్యాలమ్మవ్వ వెలుగొందుతున్నారని తెలిపారు.

నేటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం

నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధిః నేటి నుంచి రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్‌రావు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబరు నెలలో మాదిరిగానే ఈనెల 16, 17,18, 23, 24, 25 తేదిల్లో ఈకార్య క్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్థాయి బృందం, గ్రామ వ్యవసాయ సహాయకుడు, విఆర్వో, ఇంజనీరింగ్ అసిస్ట ెంట్, ఎనర్జీ అసిస్ట ెంట్ అందరు ప్రతిరోజు 90 రైతు కుటుంబాలను వారి ఇంటివద్ద కలిసి ముఖ్యమంత్రి ఐదు సూత్రాలను వివరించి వ్యవసాయ అనుబంధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియజేయడం, రైతులకు రాబోయే ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులు గురించి తెలియజేసి దీనిని ఎదుర్కోవడానికి చేపట్టాల్సి న పద్దతుల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఎండాకాలంలో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సి న జాగ్రత్తల తెలియజేయడం, ఉద్యానపంటల్లో చేపట్టాల్సి న యాజమాన్యపద్దతులు తెలపడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతులందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

దేవాలయాల్లో కాలక్షేపంకోసం మండపాల ఏర్పాటు జరగాలి



బేతంచెర్ల, మార్చి 15, ప్రభాతవార్తః దేవాలయాల్లో అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడంతో పాటు ప్రశాంతవాతావరణంలో భక్తిపాటలు ఆలపిస్తు భజనలు చేసుకునేందుకు ప్రతిదేవాలయంలో కాలక్షేప మండపాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించి కాలక్షేప మండపాన్ని ఆయన మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పునఃప్రతిష్టించిన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి, వెంకటేశ్వరస్వామిని దర్శ ంచుకొనగా వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అయా కార్యక్రమాలో్ల ఆలయ ఈవో మద్దిలేటి, టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఆలయ కమిటీ ప్రముఖులు మారుతి కృష్ణ శర్మ, బిజెపి నాయకులు నాగమోహన్‌రెడ్డి, టీడీపీ టౌన్ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మావతి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

గ్రామ గ్రామాల బీసీల ఐక్యత పెంపొందించడం జాతీయ బీసీ సంఘం లక్ష్యం

బేతంచెర్ల, మార్చి 15, ప్రభాతవార్తః మండలంలో గ్రామ గ్రామాన బీసీ ఐక్యత పెంపొందించడమే జాతీయ బీసీ సంఘం లక్ష్యమని జాతీయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరుల మాట్లా దుతూ మండలంలో 60 శాతం బీసీలు ఉన్నారని అయితే ఇక్కడ పార్టీలు, నాయకులు బీసీల ఎదుగుదలకు ప్రోత్స హించకపోవడంతో వెనకబడి ఉన్నారన్నారు. ఏ బీసీకి కష్టం వచ్చినా జాతీయ బీసీ సంఘం అండగా ఉంటుందని చెప్పెందుకు జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామగ్రామాన కమిటీలను వేయబోతున్నామన్నారు. నిన్ననే రాష్ట్రమంత్రి సబిత బీసీల రక్షణ చట్టం తీసుకువస్తున్నామని అందుకు సిఎం అంగీకారం తెలిపారని చెప్పడం హార్షణీయం అన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ బీసీ హాస్టల్‌కు విద్యార్థులకు సబంధించిన అన్నిరకాల నిధులు విడుదల చేసి బీసీల్లో విద్యాశాతాన్ని పెంచేందుకు చర్యలు తీసు కుంటామని అనడం జరిగిందన్నారు. వీటన్నింటితో పాటు మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు, రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్‌కల్పించాలని ఆయన కోరారు. అందుకు బీసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంఘం నాయకులతో పాటు స్థానిక బీసీ నాయకులు అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, బుక్కాపురం సర్పంచ్ తలారి నాగరాజు, కౌన్సిలర్ రామాంజనేయులు, పుట్టపాశం వెంకటేశ్వర్లు, భూపాల్‌నాయుడు, ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఒక్క రూపాయకే అన్నం పెటుతున్న మరో బుడ్డావెంగళరెడ్డి రాజేష్

నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్తప్రతినిది :

రాయలసీమలో డొక్కల కరువులో కూడామూడు జిల్లాల ప్రజలకు అన్నం పెట్టి వర్షాలు కురిసన పిదప తిరగి ఊర్లకు వెల్లు సమయంలో వారికి నెల రోజుల పాటుఅన్నమునకు కరువు లేకుండా అలాగే పశువులకు మేత వేసి పంపిన ఘనుడు బుడ్డావెంగలరెడ్డి అలాంటి కేవకు చెందిన గోళ్ల రాజేష్ కేవలము ఒక్క రూపాయకే కడుపు నిండి అన్నము పెట్టుతు మరో బుడ్డా వెంగలరెడ్డిగా ఖ్యాతి గడిస్తున్నారు. నేటి సమాజములో అర్యవైశ్యులు అంటే పైసా పైసా మూటకట్టుకుంటున్న సమయంలో పేదలోఅకలి తీరుస్తు వారి జీవితాల్లో దేవుడుగా కొనియాడబడుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఒక్క రూపాయకే టిఫన్ లాంటి పులకా, బజారు అన్నము ఏర్పాటు చేసినఅయన నేడు అ ఒక్క రూపయకు ఏకంగాపేదలకు కడపు నుండి అన్నదము ఏర్పాటు చేస్తున్నారు. ఇదే కాదు పేద రైతులకు ఎరవులు ఉచితాంగ అందించారు. అలాగే చివరకు విలేకర్లకు కూడా తన చేయూత నిచ్చారు. అలాగే వరద కింద నీటి మునిగిన రైతులకు వరద సహాయం అందించారు. అలాగే పేదలకు ఖరీదైనవైద్యం చేయించుకోవడానికి నేల నెల రూ 2000 మందులు అందిస్తున్నారు. ఇలా ఒక అర్యవైశ్యుడై ఉండి కూడ పేదలకు సహాయం చేస్తు మరో దాన కర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి కొనియాడబడుతున్నారు.

నేటి నుంచి రైతన్న మీకోసం వారోత్సవాలు

కొత్తపల్లి, మార్చి 15, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఈనెల 16,17,18 మరియు 23,24,25 తేదిల్లో రైతన్న మీకోసం వారోత ్సవాలు నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం ఆదివారం తెలిపారు. వ్యవసాయ మరియ అనుబంధ శాఖల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ రెవిన్యూ అధికారులు సొసైటి సభ్యులు, నీటి సంఘం సభ్యులు రైతుసేవా సిబ్బంది, అభ్యుదయ రైతులు ఒకటీమ్‌గా ఏర్పడి రోజుకు 90 కుటుంబాల చొప్పున సర్వేచేస్తామన్నారు. ప్రభుత్వ సుత్రాలైన నీటి భద్రత డిమాండ్ అధారిత పంటలు అగ్రిటెక్ పుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అంశాలను రైతులకు వివరిస్తామన్నారు. విశిష్ట సంఖ్య పంట నమోదు, ఈకెవైసీ, రైతు యాప్, ఎల్‌నినో కారణంగా వాతవరణ పరిస్థితుల మార్పుల గురించి రైతులు ప్రకృతి వైపు మొగ్గుచూపూ విధంగా రైతులకు తెలియజేస్తామన్నారు.

కోసిగి బస్టాండ్‌లో లోపించిన సౌకర్యాలు..

కోసిగి, మార్చి 15, ప్రభాతవార్త :



కోసిగి బస్టాండ్‌లో మౌలిక సదుపాయలు కరువయ్యాయి.. ముఖ్యంగా సౌకర్యాలు లోపించడంతో ప్రయాణికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు..ఫ్యాన్లు బొమ్మలుగా ఉండడమే తప్పా ఏ ఒక్క ఫ్యాను పనిచేయక పోవడంతో అక్కడే నిరీక్షిస్తున్న ప్రయాణికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.. అసలే వేసవి కాలం..బస్సులు ఏవి కూడా సరైన సమయానికి రావు.. దీంతో బస్సుల కోసం బస్ ్టాండ్‌లో వేచిఉండాల్సి వస్తోంది.. దీంతో ఎండ వేడిమికి తట్టుకోలేక పోతున్నారు..పైన ఫ్యాన్లు ఉన్నాయి..కానీ తిరగడం లేదు.. దీంతో ప్రయాణికులు మాత్రం వేడిమికి తట్టుకోలేక పోతున్నట్లు తెలుపుతున్నారు..బస్సులు ఆలస్యంగా వచ్చినా కనీసం వేచిఉండడానికి బస్టాండ్‌లో సౌకర్యాలు లేకపోవడంతో విస్మయమొందుతున్నారు..కోసిగిలో బస్టాండ్ ఉందికానీ పేరుకు మాత్రమే అది బస్టాండ్ కానీ కనీస సదుపాయలు ఆర్టీసి అధికారులు కల్పించకపోవడం విచారకరమని ప్రయాణికులు వాపోతున్నారు..ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పందించి కోసిగి బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యంతో పాటు, ఫ్యాన్లు తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

ఐయంఏ శాఖలు సామాజికబద్యతగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి

నంద్యాల, మార్చి 15,ప్రభాతవార్తప్రతినిధి :

ఐయంఏ నాయకులు సామాజిక బద్యతగా సేవా కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర ఐయంఏ అద్యక్షలు బాలరాజు అన్నారు. అదివారము స్థానిక మదుమణి అడిటోరియం లో రాష్ట్ర ఐయంఏ మూడవ జోన్‌లోని రాయలసీమ నెల్లూరు, జిల్లాల్లో ఉన్న పట్టణ నగర శాఖల నాయకులకుప్రాంతీయ కార్యశాలను ప్రారంబించారు. అనంతరము రాష్ట్ర మాజీ అద్యక్షులు డాక్టరు రవికృష్ణ అద్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈ సందర్బముగా అద్యక్షులు మాట్లాడుతూ సామాజిక బాద్యతలో బాగంగా ఐయంఏ శాఖులుసేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఐయంఏ రాష్ట్ర కార్యదర్శి యంసుబాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఐయంఏశాఖల ద్వారా వైద్యులుకు నిరంతర వైద్య కార్యక్రమాలల్లో బాగంగా వైద్యరంగంలో వస్తున్న అదునిక విదానాలు మర్పులపై వైజ్ఞానిక సదస్సులు రాంరష్ట వ్యాప్తంగా నిరంతరము నిర్వహిస్తున్నామన్నారు.

పేదల స్థలాలను పెద్దలు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం అన్యాయం

మంత్రాలయం, మార్చి 15, ప్రభాతవార్త; పేదల స్థలాలను పెద్దలు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం అన్యాయమని సీపీఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్.జయరాజు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో రాఘవేంద్రపురంలో ఉన్న జగనన్న ఇంటి స్థలాల్లో కొంత ఖాళీ స్థలంలో పేదలందరూ కలిసి నివాసం కోసం రాళ్లు పాతుకున్నారు. కొట్టాలు వేసుకోవాలని అనుకున్న సమయంలో ఆర్థికంగా బాగా బలిసిన వారు మాట్లాడుకుని ఈ పేదలు ఎవరు? ఇక్కడ మేమే ఉన్నాము మేము తప్పా ఎలాంటి పేదవాడు రాకూడదని రాత్రికి రాత్రి బండలు పాతడానికి బండలు దింపడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడేసినట్లు పేదలపై వారు ప్రతాపం చూపుతున్నారన్నారు. దాదాపు 12 మంది దాకా బండలు దింపారని, వీరికి తహసీల్దార్ పొజిషన్ ఇచ్చారని, ఇంత ఆర్థికంగా ఉన్న వ్యక్తులకు పొజిషన్ ఎలా మంజూరు చేస్తారని, వెంటనే రద్దు చేసి ఆ స్థానంలో పేదలకు పొజిషన్ ఇవ్వాలని, అనర్హులకు పొజిషన్ మంజూరు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేసి శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పేదలందరినీ కలుపుకుని ఆ స్థలాల్లో జెండాలు పాతి ఆక్రమించి పేదలకు కొట్టాలు వేయిస్తామని వారు హెచ్చరించారు. బి.అనిల్, టి.ప్రాణేష్, టి.లక్ష్మన్న, డి.ఆంధ్రయ, కె.రఘు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమబద్ధంగా చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలు సాధించాలి

కర్నూలు మున్సిపల్, మార్చి 15, ప్రభాతవార్తః

విద్యార్థులు చిన్నవయసు నుంచే క్రమబద్ధంగా చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని చైర్మన్ ఏవి రమణరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హానిష్, సీఈవో చరితారెడ్డిలు సూచించారు. ఆదివారం జేఈఈ అండ్ నీట్ అవగాహన కార్యక్రమం బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కర్నూలులో ఫిజిక్స్‌వాల్‌హా సంస్థ సహకారంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం జేఈఈ అండ్ నీట్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిపుణులు జేఈఈ, నీట్ ఎంట్రెన్స్‌టెస్టు పరీక్షల ప్రాముఖ్యత, పరీక్షల విధానం, ముందుగా ప్రణాళికతో సిద్ధమయ్యే విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ బిజినెస్ హెడ్ నిశాంత్ మిశ్రా, డా.వెలగపూడి సాయిరాంలు హాజరయి విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జిల్లా కన్స్యూమర్ కోర్టల్ ఆవరణలో జరపడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజ రఘువీర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వారు మాట్లాడుతూ, అనైతికంగా, వినియోగదారులకు రక్షణ కల్పించడం కొరకు 2019 అన్యాయంగా మోస పూరితంగా వ్యవహరించే వ్యాపారస్తుల నుండి సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టం రూపొందించడం జరిగినది. అదే విధంగా కరణం కిశోర్ కుమార్ జిల్లా కన్స్యూమర్ కమిషన్ అధ్యక్షులు మరియు నజ్మా కౌసర్ కన్స్యూమర్ కమిషన్ సభ్యులు వారు మాట్లాడుతూ, వినియోగదారులు పొందే సేవలలో లేదా వస్తు కనుగోలులో మోసం జరిగితే వారు కన్స్యూమర్ కోర్ట లో కంప్లైంట్ ఫైల్ చేయవచ్చని 1915 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చును మరియు ఈ జాగృతి.కం అనే వెబ్ సైట్ ద్వారా కూడా వినియోగదారులు వారి సమస్యను తెలియచేయవచ్చును అని తెలిపారు. నారాయణ రెడ్డి, కన్స్యూమర్ కమిషన్ సభ్యులు వారు మాట్లాడుతూ, వ్యాపారి ఎప్పుడైనా, ఎక్కడైనా వినియోగదారులను మోసగించాలనే ఉద్దేశ్యంతో ఉంటాడని, కాబట్టి కన్స్యూమర్స ఎప్పుడు దాని గురించి భయపడకుండా అవగాహనా కల్గి ఉండాలని, ఆన్లైన్ వినియోగం తగ్గించాలని 99 వాటిలోనే మోసం జరుగుతుందని తెలియచేసారు. అలాగే వేణు గోపాల్, వారు మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు ఎక్కడైనా, ఎప్పుడైనా ఎ వస్తువు కొన్న స్టాండర్స ఉన్నాయా లేదా చూసి కొనాలని మరియు తప్పకుండ బిల్లు తీసుకోవాలని, ఆహార పదార్థాల కల్తీ విషయములో కూడా అవగహన కల్గి ఉండాలని తద్వారా వినియోగదారులు మోసపోకుండా ఉంటారని తెలియచేసారు. శ్రీరాములు, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రోలజి వారు మాట్లాడుతుర్ నిత్యం తుకాలలో ఎక్కువగా మోసాలు జరుగుతాయని, కాబట్టి అలాంటి వాటిపై మరియు ప్యాకెట్ వస్తువుల కనుగోలు విషయములో డిక్లరేషన్స అనగా ధర, గడువు తేది, తూకం, అడ్రస్ తదితర అన్నీ విషయాలపై వినియోగదారులు అవగాహన కల్గి ఉండాలన్నారు. నదీం హుస్సేన్ ఇంచార్జ్ వారు మాట్లాడుతూ, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంలో ఎప్పటికప్పుడు వినియోగదారులకు జరిగిన అన్యాయాన్ని నివారించడానికి మరియు వారి సమస్యలు సామరస్యంగా పరిష్కరింప చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో, యం. రాజా రఘువీర్, జిల్లా పౌర సరఫరా అధికారి, శ్రీ కరణం కిశోర్ కుమార్ జిల్లా కన్స్యూమర్ కమిషన్ అధ్యక్షులు, నారాయణ రెడ్డి కన్స్యూమర్ కమిషన్ సభ్యులు, నజ్మా కౌసర్ కన్స్యూమర్ కమిషన్ సభ్యులు, శ్రీరాములు, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రోలజి, వేణుగోపాల్, నదీం హుస్సేన్ ఇంచార్జ్ డి.సి.ఐ.సి. ఎ. శివ మోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి, వినియోగాదారుల రక్షణ మండలి, న్యాయ శాస్త్ర విద్యార్థులు, వినియోగదారులు మరియు పౌర సరఫరాల కార్యాలయం వారి సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో జనం ఉండాలి

– 144,163 సెక్షన్‌లు అమలులో ఉన్నాయి.

గోనెగండ్ల, మార్చి 15, ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షా కేంద్రాలకు ఇతరులు వంద మీటర్ల దూరంలో ఉండాలని గుంపులుగా విద్యార్థుల తల్లిదండ్రులు,బంధువులు కేంద్రాల దగ్గరకు వెళ్లరాదని గోనెగండ్ల సీఐ చంద్రబాబు కోరారు,ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండల పరిధిలోని మూడు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బస్టాండ్ స్కూల్, మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేశారని ఆ కేంద్రాల దగ్గర సెక్షన్ 163,144 అమలులో ఉంటాయని కావున జనం గుంపులుగా అక్కడకు చేరరాదన్నారు.సమీపంలో ఉన్న షాపులు,తెరవరాదని కోరారు.ఎవరైనా హెచ్చరికలను ఉల్లగింస్తే చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

–ః ఆటో డ్రైవర్‌లతో ట్రాఫిక్ నియమాలపై మాట్లాడుతున్న – సీఐ చంద్రబాబు గోనెగండ్ల.

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆటో డ్రైవర్‌లకు స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ చంద్రబాబు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తు, ఆటోలో పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకోరాదు అన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.మద్యం సేవించి వాహనాలను నడపరాదు.తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్ ్సలను కలిగి ఉండాలని తెలిపారు.అందరూ యూనిఫామ్ ధరించి ఉండవలెను.ఎమ్మిగనూరు నుండి కర్నూలుకు పెద్ద వాహనాలు పోతుంటాయి కాబట్టి రోడ్డుకు అడ్డంగా ఆటోలని నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదు.అందురూ ఆటోకు సంబందించిన సరైన పత్రాలను కలిగి ఉండాలి.పై నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినచో వారిపై మోటార్ వాహనాలు చట్టం మేరకు చర్యలు తీసుకోబడుతాయిని సీఐ చంద్రబాబు హెచ్చరించారు.

40 ఏళ్ల తరువాత ఒక్కటైన బాల్య స్నేహితుల

: గురువులకు పాదాభివందనంతో ఆహ్వానం

కర్నూలు హాస్పటల్, మార్చ్ 15, ప్రభాతవార్త : అక్షరం కలిపిన స్నేహ బంధం నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ వారిని ఒక్కటి చేసింది. సి.బెలగల్ మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980 నుండి 1985 వరకు 6 నుండి 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కర్నూలులోని భూపాల్ రెసిడెన్సీ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సుమారు 41 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం గత 6 నెలల కాలం నుండి ఒక్కొక్కరిగా జత కలుస్తూ మళ్ళీ బడి బాల్యాన్ని ఒక్కటి చేయాలనే దృక్పథం తో ఉమ్మడి రాష్ట్రాలలో ఒక్కో మూలకు ఒక్కొక్కరుగా ఉన్న బాల్యాన్ని ఒక్క వేదికపైకి తీసుకొని వస్తూ చేసిన అపూర్వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు కర్నూలు లో ఒకరినొకరు కలుసుకోవడంతో ఆ ప్రాంతమంతా పాత కొత్తకోట పాఠశాలను మురిపించింది అలనాటి జ్ఞాపకాలతో సందడిగా మారింది. ఈ అపూర్వ వేడుకలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు. గణిత ఉపాధ్యాయులు ఫణి రావు, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు ఎల్లప్ప, ఆంగ్ల ఉపాధ్యాయులు దివంగత శ్రీరామకృష్ణారెడ్డి సతీమణి పి. సరస్వతమ్మలను పూర్వ విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి, జ్ఞాపికలతో సత్కరించారు. తమ ఎదుగుదలకు కారణమైన గురువుల పట్ల కృతజ్ఞత చాటుకుంటూ వారి పాదాలకు నమస్కరించారు. సమావేశం అనంతరం మిత్రులంతా కలిసి తమ పాఠశాల రోజుల్లోని తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. వయసు మళ్లినా అందరూ మళ్లీ పాఠశాల విద్యార్థుల్లా మారి అల్లరి చేస్తూ, ఒకరి క్షేమ సమాచారాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్. రాముడు, వెంకటేశ్వర్లు, ఈ. మద్దిలేటి గౌడ్, నరసయ్య, కాసిం, రామయ్య, కె. నరసింహులు టీకే నరసింహులు కృష్ణమూర్తి మాణిక్య రెడ్డి నాగేందర్ రెడ్డి ఎన్ సి హెచ్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల చోరీ లో ఇద్దరు నిందితులు అరెస్ట్

: 7 లక్షల విలువ గల 7 ద్విచక్ర వాహనాలు స్వాదీనం. ..

కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి : 14.3.2025 వ తేదీన వెల్దుర్తి మండలం , కలుగొట్ల గ్రామానికి చెందిన కార్తీక్ అనే వ్యక్తి మార్కెట్ యార్డ్ వద్ద తన వ్యక్తిగత పనుల కోసం తనకు చెందిన సుజుకి యాక్సెస్ 125 నెంబర్ ఏ పి 39 సి 9530 గల మోటార్ సైకిల్ లో కర్నూల్ వచ్చి మార్కెట్ యార్డ్ వద్ద సదరు మోటార్ సైకల్ ని పార్క్ చేసి తన పని చూసుకొని తిరిగి వచ్చేలోగా తన బండి కనిపించలేదని, ఎవరో దొంగతనం చేశారు అని ఇచ్చిన ఫిర్యాదు పై కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది. అంతే గాక కర్నూల్ పట్టణం వెంకట రమణ కాలనీ కి చెందిన కార్తిక్, స్థానిక ట్రెండ్స్ మచ్చా లో సేల్స్ బోయ పని చేస్తూ తన ఏ పి 04 జే జెడ్ 5879 అను నెంబర్ గా రాయల్ ఇంఫీల్డ్ మోటార్ సైకిల్ ని తన షాప్ వద్ద పార్క్ చేసి ఉండగా, ఎవరో దొంగలించుకొని వెళ్లారన్నా ఫిర్యాదు పై మరో కేసు నమోదు చేసుకొని పోలీసు ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు సి ఐ విక్రమ సింహా అధ్యక్షతన ఎస్ ఐ చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి, సిబ్బంది మురళీధర్, సుబ్బారాయుడు, గోవింద్ లు టీం గా ఏర్పడి అందుబాటులో ఉన్న సి సి టి వి ఫుటేజ్ లను పరిశీలించి, సదరు మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినది కర్నూల్ పట్టణం బాపూజీ నగర్ లో ఉండే మల్లెపోగు చెన్నయ్య మరియు తన బంధువు అయిన మరోక మైనర్ బాలుడు కలిసి దొంగతనం చేశారని నిర్ధారించుకొని, వారి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించారు.సుజుకి ఆక్సిస్ మోటార్ సైకిళ్ళు 6 , ఒక రాయల్ ఎన్ ఫిల్డ్ లను వారి ఇంటి వద్ద దాచి ఉంచగా వాటిని స్వాదీనం చేసుకొని వారి ఇద్దరినీ అరెస్ట్ చేయడం జరిగింది.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం



వెల్దుర్తి, మార్చి 15, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 1031 మంది బాల బాలికలు ఈ నెల 16న పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని యంఇఒ 1 ఇందిర అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆమె పరీక్షల చీఫ్ తో కలిసి ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. వెల్దుర్తిలోని బాలుర,బాలికల హైస్కూల్, అంబేద్కర్ గురుకులం, రామళ్లకోట హైస్కూల్ లలో పరీక్ష కేంద్రాలుగా ఉన్నాయన్నారు. అదేవిధంగా వెల్దుర్తి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ పాఠశాల, మాదాపురం పాఠశాలల్లో నిర్వహించిన అక్షర ఆంధ్ర పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం.. ఈనెల మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని ఎంఈఓ ఇందిర అన్నారు. ఉదయం 7:45 నుంచి 12:30 వరకు నిర్వహించాలన్నారు. మండలం లోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఈ నియమ నిబంధనలు పాటించాలన్నారు. పాఠశాల సమయం పూర్తి అయ్యాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1నుంచి నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనంను విద్యార్థులకు వడ్డించాకే పాఠశాల తరగతులు ప్రారంభించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ బడులు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆంధ్రప్రదేశ్ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా కునిగిరి నీలకంఠ నియామకం

ఆదోనిటౌన్, మార్చి 15, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా ఆదోనికి చెందిన కునిగిరి నీలకంఠను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ అంబటి నవకుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కునిగిరి నీలకంఠ బీజేపీలో పలు హోదాల్లో పనిచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ యొక్క ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, పంచభూతాల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని నియమితులైన కునిగిరి నీలకంఠ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల స్థానిక కమిటీల నియామక ప్రక్రియ కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో మండల స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని విస్తరించే కార్యాచరణ చేపట్టడుతుందని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంఎల్సీ సోమువీర్రాజుకి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు బీజేపీ నాయకులు ఆయనను కలిసి శాలువా వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం

గడివేముల, మార్చి 15, ప్రభాతవార్త; ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఆదివారం పరీక్షా నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం నుంచి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ఉచిత మినరల్ వాటర్ శిబిరం ఏర్పాటు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 15, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ప్రయాణికులకు వేసవి దాహార్తి తీర్చేందుకు ఎమ్మిగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మినరల్ వాటర్ శిబిరాన్ని రోటరీ క్లబ్‌కు చెందిన కె.ఆర్. నటరాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు వేసవి ముగిసే వరకు ఉచితంగా మినరల్ వాటర్ అందజేస్తామని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ దాహాన్ని తీర్చుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ తరపున సమాజ సేవలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కొంతమంది డాక్టర్ల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,బస్టాండ్ కంట్రోలర్లు, ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులకు క్రీడలు



ఆదోనిటౌన్, మార్చి 15, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మానసిక శారీరక ఒత్తిడిని తగ్గించడానికి ప్రవేశపెట్టిన హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ నయీమ్అహ్మద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పలు క్రీడలు నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, సచివాలయ సిబ్బంది క్రీడలు ఆడారు. మున్సిపల్ కమిషనర్ నయీమ్అహ్మద్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

– అక్షరాంధ్ర ఉల్లాస్ కింద వయోజనులకు పరీక్షలు :

అక్షరాంధ్ర ఉల్లాస్ కింద ఆదోని మొత్తం 8314 మంది నిరక్షరాస్యులకు అక్షరాభ్యాసం చేయించారు. వలంటీర్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 38 ఎంటర్లలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను మున్సిపల్ కమిషనర్ నయీంఅహ్మద్ పర్యవేక్షించారు. ప్రతిఒక్కరూ అక్షరాస్యులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అక్షరాంధ్ర అబ్జర్వర్ నాయక్, ఇందిరానగర్, కొడలపేట సెంటర్లను విజిట్ చేశరు. మెప్మా స్టాఫ్, ఆర్‌పీలు, టీఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్, హెచ్ఆర్‌పీలు కూడా పాల్గొన్నారు.

ఆంధ్రఅక్షర పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి నగేష్

పగిడ్యాల, మార్చి 15, ప్రభాతవార్త : ఆంధ్రఅక్షర పరీక్షా కేం ద్రాలను మండల ప్రత్యేక అధికారి నగేష్ అధివారం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆంధ్రఅక్షర కార్యక్రమంలో భాగంగా పగిడ్యాల మండలం నెహ్రూనగర్, కొత్త ముచ్చుమర్రి, పాతముచ్చుమర్రి, వనములపాడు, బీరవోలు, పగిడ్యాల, సంకిరేణిపల్లె, ప్రాతకోట, గణపురం, లక్ష్మాపురం గ్రామాలలో అదివారం ఉల్లాస్ నవభారత్ సాక్షరత మధింపు పరీక్ష నిర్వహించారు. చదవడం, రాయడం, గణితంపై మూల్యాంకనం చేశారు. పరీక్షా కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి నగేష్, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఎపిఎం కళావతి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

వైకాపా నాయకులను అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికం

పగిడ్యాల, మార్చి 15, ప్రభాతవార్త : వైకాపా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమనీ నందికొట్కూరు నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ డాక్టర్ ధారా సుధీర్ అన్నారు. పగిడ్యాల వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి అక్రమంగా అరెస్టును డాక్టర్ దారా సుధీర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం అక్రమ అరెస్టుకు గురైనా వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి సతీమణి జెడ్పీటిసి పుల్యాల దివ్య, కూతురు డాక్టర్ పుల్యాల లికితను కుటుంబసభ్యులను దారా సుధీర్ పరామర్శించి ధైర్యాంగా వుండాలనీ భరోసా ఇచ్చారు. డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ వైకాపా నాయకుల, కార్యకరత్తలపైపెడుతున్న అక్రమ అరెస్టులకు భయపడవద్దనీ, పార్టీ ఎల్లప్పుడు అండగా వుంటుందనీ డాక్టర్ దారా సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా జెడ్పీటిసి పోచా జగదీశ్వరెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఒకారెడ్డి, మద్దెల రమణ, సుంకేసుల రాముడు, సురేష్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు 10వ తరగతి పరీక్షలు ప్రారంభము

పగిడ్యాల, మార్చి 15,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ 2025–26 విద్యాసంవత్సరానికి నిర్వహిస్తున్న 10వతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభము కావడంతో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అన్ని ఏర్పాటుపూర్తి చేసినట్లు అధికారులు అదివారం తెలిపారు. మార్చి 16వతేదీ ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 1వతేదీన ముగియనున్నాయి. అందుకు సబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి పగిడ్యాల మండలంలో 10తరగతి పరీక్షలు రాసేవిద్యార్థుల సౌకర్యార్థం పగిడ్యాల జెడ్పీపాఠశాల, ముచ్చుమర్రి, లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పగిడ్యాల పరీక్షా కేంద్రంలో పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు 32మంది, కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినీలు 39మంది, మోడల్ స్కూలు విదా ్యర్థులు 98మంది మొత్తం 173మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో ముచ్చుమర్రి పాఠశాల విద్యార్థులు 50మంది, నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థులు 52మంది మొత్తం 102మంది రాస్తున్నారు. లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో గురుకులం విద్యార్థినీలు 79మంది, ప్రాతకోట జెడ్పీపాఠశాల విద్యార్థులు 82మంది మొత్తం 161మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

గోనెగండ్ల, మార్చి 15, ప్రభాతవార్త : వేసవి సమీపిస్తుంది గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా స్థానిక అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి సూచించారు.ఆయన ఆదివారం గోనెగండ్ల మండల పరిధిలోని కున్నూరు గ్రామాలంలో ఆయన పర్యటించారు.పంచాయతీ కార్యాలయంను తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.గ్రామంలో ఇంటి,కొళాయి,దుఖానాల పన్నులు ఎలా వసూళ్లు అవుతున్నాయని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.గ్రామలలో వంద శాతం పన్నులు వసూళ్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయవనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదసు ్సలు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు.వచ్చేది వేసవి కాలం కావడంతో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ లపై ఉందన్నారు.గ్రామాలలో హంద్రీనదిలో వేసిన బోరు బావులు నుంచి నీటి వస్తుందాలేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణి

పత్తికొండ,మార్చి 15,ప్రభాతవార్త: ఈ నెల 16 నుండి 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు మహమ్మదీయ మసీద్ తరపున అధ్యక్షులు సాబ్దిన్ నూర్ భాషా ఆధ్వర్యంలో ఆదివారం ఎగ్జామ్స్‌కు సంభందించిన పెన్నులు, ప్యాడ్స్, పెన్సిల్ సామా గ్రి కిట్లను మసీద్ లో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన చేసి అందరికి మంచి భవిషత్తు ఉండాలని కిట్లను పంపిణీ చేశారు. అందరు మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా అక్షరాంధ్ర పరీక్షలు

పత్తికొండ,మార్చి 15,ప్రభాతవార్త : మండలంలోని 11 కేంద్రాలలో అక్షరాంధ్రకు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంపిడిఓ కవిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఫింగర్స్ రెంట్ వద్దు సతంకం కావాలి అనే ఉద్దేశ్యంతో చేపట్టిన పథకం అన్ని ప్రభుత్వ పాఠశాలలో మహిళలకు ఉల్లాస్ నవభారతా సాక్షరతా కార్యక్రమం శ్రీకారం చుట్టారని తెలిపారు. పిల్లల పెంపకం అంటే మాటలు కాదు వారిని చిన్నప్పుడు ఎలా పెంచుతామో ఆ ప్రభావమే వారి జీవితంపై ఉంటుందని, జీవితంలో ఎదుగుదల ఉండాలంటే ముందు నుంచి నియమాలు పాటించాలి. దీనిని బట్టి పిల్లల ప్రవర్తనా ఉంటుందని కావున తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి, ప్రతి మహిళా ఫింగర్ ప్రింట్ వద్దు సిగ్నేచర్ సంతకం ముద్దు అంటూ సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, బుక్ కీపర్, అంగన్వాడీ కార్యకర్తలు,సచివాలయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

తుగ్గలి,మార్చి 15,ప్రభాతవార్త: సాగు చేసిన పంటలు కలిసిరాక పెరిగిన అప్పుల భారం తీర్చే మార్గం కనిపించక ఓ అన్నదాత బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన తుగ్గలి మండలం రాతన గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాతన గ్రామానికి చెందిన హరిజన గంగయ్య(39) అనే రైతుకు తన సొంతంగా 1.50 ఎకరాల ఉందని కుటుంబ పోషణ కోసం మరో రెండుఎ ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాడు. అయితే గత కొంత కాలంగా ప్రకృతి సహాకరించక ఆవించిన స్థాయిలో దిగుబడులు రాకపోవడంతో గంగయ్య తీవ్రంగా నష్టపోయాడు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాకా అప్పులు పెరిగిపోయి చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక ఆదివారం ఉదయం తన ఇంట్లోనే ఈ అఘాయిత్యాని పాల్పడడ్డాని వారు తెలిపారు. మృతుని బార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం కొరకు పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నేటి నుంచి పది పరీక్షలు ప్రారంభం

– ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్

గడివేముల, మార్చి 15, ప్రభాతవార్త; పదో తరగతి విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ గడివేముల మండలంలో పదో తరగతి పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఏపీ మోడల్ పాఠశాల, ఈ రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల్లో 388 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 205 మంది మరియు ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో 183 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలో జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదన్నారు. ఇప్పటికే విద్యార్థుల యొక్క హాల్‌టికెట్లు తీసుకోకపోతే వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర) ద్వారా డైరెక్ట్‌గా పొందవచ్చని వారు తెలిపారు. రెండు పరీక్షా సెంటర్‌లకు సంబంధించి చీఫ్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తయినట్లు తెలిపారు. ఈ పరీక్షలు, పరీక్ష తేదీలలో ఉదయం 9;30 గంటల నుంచి మధ్యాహ్నం 12;45 గంటల వరకు జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈనెల 16న తెలుగు/కాంపోజిట్ పేపర్–1, 18న హిందీ, 21న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఫిజికల్ సైన్స్, 28న బయోలాజికల్ సైన్స్, 30న సోసల్, 31న కాంపోజిట్ పేపర్–2/ఓఎస్ఎస్‌సీ (సంస్కృతం)1, ఓఎస్ఎస్‌సీ (సంస్కృతం)2 ఉంటాయని తెలిపారు.

మార్చి 28 నుంచి ఏఐటీయూసీ కర్నూలు జిల్లా 21వ మహాసభలు

– సీపీఐ మండల కార్యదర్శి నరసారావు



దేవనకొండ, మార్చి 15, ప్రభాతవార్త; ఈనెల 28, 29, 30వ తేదీల్లో ఆలూరులో ఏఐటీయూసీ కర్నూలు జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి నరసారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు అన్నివర్గాల వారుపాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహాసభలలో కార్యాచరణపై చర్చించడం జరుగు తుందన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు, అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

– ఎంఈఓలు



హొళగుంద, మార్చి 15, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలో సోమవారం నుంచి నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) తెలిపారు. మండలంలోని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ సెంటర్‌లో 304 మంది విద్యార్థులు, బీ సెంటర్‌లో 291 మంది విద్యార్థులు, అలాగే కేజీబీవీ హొళగుంద సెంటర్‌లో 139 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. మొత్తం 734 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కోసం డెస్కులు, బెంచీలు సరైన విధంగా ఏర్పాటు చేసి కూర్చునే ఏర్పాట్లు చేశారు. తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే చేరుకోవాలన్నారు.

– నేటి నుంచి ఒంటిపూట బడులు : వేసవి వేడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మార్చి 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12;30 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షలు జరిగే పాఠశాలలకు మాత్రం ఉన్నత పాఠశాలలు మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం యదావిధిగా కొనసాగుతుందన్నారు. అలాగే ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి ఎలవులు ఉండనున్నట్లు తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పున: ప్రారంభమవుతాయని తెలిపారు.

04 page 16_04 page 16.qxd 15-03-2026 PM 11:05 Page 1

పదవతరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు

నంద్యాల, మార్చి 15,ప్రభాతవార్త ప్రతినిధి :

నంద్యాల జిల్లావ్యాప్తంగానేటి నుండి జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లాయస్పి సునీల్ ఫేరాన్ చెప్పారు. అదివారము సాయంత్రము అయన ప్రభాతవార్త ప్రతినిదితో ఫోన్‌లో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి జరుగనున్న పరీక్షలకు 130 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. వీటిలో ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగకుండా బారీ బందోబస్తు ఏర్పాటుల చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులోఉంటుందన్నారు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు అదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి రోజు ఉదయయ 9.30 నిమిషాల నుండి మద్యహ్నాము 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్ననేపద్యములో అవి సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్నాటు చేసినట్లు యస్పి సునీల్‌షేరాన్ చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు వాళ్ల తరుపున

అన్ని పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. పరిక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగు రూమ్‌ల వద్ద సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడము జరిగింద న్నారు. పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకునివచ్చే టప్పుడు సమాదాన పత్రాలు తీసుకుని వెళ్లు సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయడము జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉన్నందున పరిక్షా కేంద్రాల అవరణములో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పరిక్షా కేంద్రాల సమీపములో అన్ని జిరాక్సు సెంటర్లను మూసివేయిస్తున్నామని చెప్పారు జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 పరీక్షా కేంద్రాలో సంబందిత అదికారుల అద్వర్యంలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎలాంటి అవకతవకలు మాల్ ప్రాక్టీసుకు అవకాశము లేకుండా పకడ్బందీగా విదులు నిర్వహించాలని పోలీసు అదికారులకు అదేశాలు జారీ చేశామన్నారు,ఎటువంటి ట్రాపిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విదులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది నిబందనలు తప్పని సరిగా పాటించాలన్నారు. పరీఓ కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు మాస్ కాపింగ్ మాల్ ప్రాక్టీసుకు విద్యార్థులు ఎవరైనా పాల్పడిన లేదా వారికి ఎవరైనా సహకరించిన వారిపై చట్టం ప్రకారము చర్యలు తీసుకుంటామని యస్పి స్పష్టము చేశారు.

కొలిచే వారికి కొంగు.. బంగారంగా వీరభద్రుడు

– 17 నుంచి ఉత్సవాలు

ఆస్పరి, మార్చి 15, ప్రభాతవార్త:

కొలిచే వారికి కొంగు బంగారంగా వెలుగొందు తున్న శ్రీ వీరభద్రస్వామి, కాళీకాదేవి ఉత్సవాలు ఈ నెల 17 నుంచి25వ తేదీ వరకు ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో కొలువైన ప్రముఖ శైవక్షేత్రమైన వీరభద్రస్వామిలయం భక్తగణం విశేషం ఏటా స్వామివారి జాతర 9 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి రాంప్రసాద్, సర్పంచ్ తనయుడు బిటెక్ వీరభద్ర తెలిపారు. 17న ఆలయంలో స్వామివారని పెళ్లి కొడుకును చేస్తూ పందిరి వేయడం, గంగపూజ, అభి షేకాలు, ధ్వజరోహణ కార్యక్రమం నిర్వహి స్తారు. 18న గంగపూజ, అభిషేకాలు, ఆదిశేషవాహనంపై ఊరేగింపు, అమావాస్య పూజలు, 19న ఉగాది పండుగ వివాహోర యాత్ర సాయంత్రం కైరుప్పల పుప్పాలదొడ్డి గ్రామాల్లో చిన్న నుగ్గులాట, సంబరాలు, పంచాంగ పఠనం, రాత్రి మయూర వాహనంపై ఊరేగింపు, 20న ప్రభాతసేవ, అభిషేకాలు, నందికొలు సేవతో సింహావాహనంపై ఊరే గింపు, భక్తులు ఆసక్తితో ఎదురు చూసే పిడకలసమరం, కైరుప్పల గ్రామానికి 4 కిమీ దూరంలో ఉన్న కారుమంచి గ్రామం నుంచి గుర్రంపై రెడ్డి వంశస్తులు మేళతాళాలతో వచ్చి స్వామివారిని దర్శించుకోవడం విశేషం. 21, తెల్లవారుజామున స్వామివారికి కళ్యాణ మహోత్సవం, గజవాహనంపై ఊరేగింపు.22న నందివాహనంపై ఊరేగింపు, 23న స్వామి బివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, రథోత్సవం, 24న నిత్య పూజలు, అశ్వవాహన సేవ, రాత్రి వీరభద్రస్వామి నగలను దోపిడి చేసే కార్యక్రమం, 25న పల్లకీ సేవ, వసంతోత్సవం, నందికోలు సేవతో మొలకలు గంగలో విడిచి రావడం తో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సంధర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య పర్యవేక్షణలో పోలీసు భందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆస్పరి సి.ఐ.గంగాధర్ తెలిపారు.

విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

కర్నూలు విద య, మార్చి 15, ప్రభాతవార్తః

దేశంలో శాంతి, ప్రజల సౌభాగ్యం, సస్యశ్యామలం కోసం నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో వున్న శ్రీకృష్ణ పీఠంలో పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున న్న 89వ విశ్వశాంతి మహాయాగం విజయవంతం కావాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆమె యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే స్వామీజీ నిర్వహిస్తున్న అధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

– సీఐ వేణుగోపాల్

దేవనకొండ, మార్చి 15, ప్రభాతవార్త:

మండలంలోని రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సీఐ వేణుగోపాల్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేర ప్రవృత్తికి స్వస్తి పలికి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముమ్మరంగా పన్ను వసూళ్లు

– సెలవు రోజుల్లోనూ పన్ను వసూళ్ళ కేంద్రాలు

కర్నూలు మున్సిపల్, మార్చి 15, ప్రభాతవార్తః

నగరపాలక సంస్థ పన్ను వసూళ్ళను ముమ్మరం చేసింది. మరో రెండు వారల్లో ఆర్థికసంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆలోపు మొండి బకాయిలన్నింటిని రాబట్టెందుకు రెవిన్యూ విభాగ సిబ్బంది నగరవ్యాప్తంగా వసూళ్లు చేపడుతున్నాయి. ఇప్పటి వరకు అస్తిపన్ను 44.46 శాతంతో రూ.64.32 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. తాగునీటి కొళాయిల చార్జీ రూపంలో 35.54 శాతంతో రూ.6.74 కోట్ల వసూలు నమోదు అయింది. ట్రేడ్ లైసెన్స్ పాత రుసుములను యథావిధిగా కొనసాగించడంతో శానిటేషన్ సిబ్బంది వసూళ్ళను ముమ్మరం చేశారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21 సచివాలయాలు, కెఎంసి పాత కార్యాలయం, బి క్యాంపు, ఆరోరా నగర్, 56, 57 సచివాలయం గురురాఘవేంద్రనగర్, రాజీవ్ గృహకల్ప, 92,93 సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85 సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62 సచివాలయాల్లో ప్రత్యే క కౌంటర్లు ఏర్పాటు చేశారు. సెలవురోజుల్లో కూడ పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు.

సీనియర్ టిడిపి నాయకుడి మృతి బాధాకరం

: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

డోన్ మార్చి 15 ప్రభాతవార్త :

డోన్ పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు శ్రీ బాబులాల్ మృతి చెందడం బాధాకరమైన విషయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు ఆదివారం తెల్లవారుజామున తన స్వగృ హమ్ లో బాబులాల్ మృతి చెందారని డోన్ ఎమ్మెల్యేకు సమాచారం రావడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే బాబులాల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి ఎంతో విధేయుడుగా ఉంటూ చాలాసార్లు కోట్ల కుటుంబానికి ఎన్నో సేవలు అందించారన్నారు 2004లో ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఉన్నప్పటినుండి కోట్ల కుటుంబ వెంటనే ఉంటూ వారు విజయానికి కృషి చేసిన వ్యక్తి బాబూలాలని కొనియాడారు ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కూడా బాబులాల్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు బాబూలాల్ టిడిపికి చేసిన సేవలు మరవలేని అన్నారు బాబులను కుటుంబానికి కోట్ల కుటుంబం అండగా ఉంటుందని బాబులను కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి ధైర్యం చెప్పారు నివాళులు అర్పించిన వారిలో టిడిపి నాయకులు ఎరుకల చెరువు శివ పాతపేట సుధీష్ ఓం ప్రకాష్ జాకీర్ హుస్సేన్ రవికుమార్ లారీ భాష కటికే రమణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

డ్రగ్స్ పార్టీలు, పేకాట శిబిరాలు, కూటమి నాయకులకు చెల్లుబాటు

కర్నూలు అర్బన్ మార్చి 15 ప్రభాతవార్తః

వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో డ్రగ్స్, మహిళల మీద, రాష్ట్ర శాంతి భద్రతల మీద కూటమి ప్రభుత్వ ప్రజా నాయకుల శైలి పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ మొయినాబాద్ ఫార్మ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీ నడుపు తూండగా రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. కూటమి నాయకులు ఇలా దొరకడం మొదటి సారి కాదు అని తెలిపారు. పుట్టా మహేష్ ఎన్నికల ముందు డ్రగ్స్ అనేది లేకుండా చేస్తా అని పేపర్ యాడ్ ద్వారా ప్రగల్భాలు పలికారు అని వ్యాఖ్యానిచ్చారు.కూటమి నాయకులు గత రెండు సంవత్సరాలలో వీరు ప్రజలకి మంచి, మేలు చేసింది శూన్యం. కానీ డ్రగ్స్ పార్టీలు నిర్వహించడం, పేకాట శిబిరాలు, మహిళలతో కూటమి నాయకుల తీరు చాలా దారుణంగా ఉంది అన్నారు. టీడీపీ గుంటూరు శాసన సభ్యులు నజీర్ అహ్మద్ మహిళా నాయకురాలుతో అడ్డంగా దొరికారు, తిరుపతి జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్ వీడియోలో అడ్డంగా దొరికారు, జనసేన శాసన సభ్యులు అరవ శ్రీధర్ ఒక ప్రభుత్వ ఉద్యోగి తో వీడియోలతో అడ్డంగా దొరికారు, మొన్నటికి మొన్న టీటీడీ ఛైర్మెన్ బి ఆర్ నాయుడు మహిళతో వీడియో లో అడ్డంగా దొరికిన విషయం అందరికీ తెలుసు అని అన్నారు. ఇలా చెప్పు కుంటూ పోతే కూటమి ప్రభుత్వ నాయకులవి చాలా ఉన్నాయి. వీరందరి మీద ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకోకపోగా బాధితుల మీదనే కేసులు పెట్టే స్థాయికి వీరు వచ్చారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు వీరికి పట్టవు, పాఠశాల విద్యార్థులకి పెట్టే భోజనాలు కల్తీ, నీళ్లు, పాలు కల్తీ అయ్యి విద్యార్థులు హాస్పిటల్ పాలు అయ్యి కొందరు చనిపోతున్నారు. కానీ మన లోకేష్ బాబు మాత్రం విద్యాశాఖ మంత్రిగా ఉండి క్రికెట్ స్టేడియంలో గంతులు వేస్తారు. మళ్ళీ ఈయన కాబోయో ముఖ్య మంత్రి అని ప్రచారం చేసుకుంటున్నారు. ఏమవుతాడో వారికే తెలియాలి?ఈ మధ్య మన కర్నూలు మంత్రి ఏదో మా నాయకుడుని మార్చాలని సలహాలు ఇస్తున్నారు. మార్చాల్సింది మా నాయకుడినా, లేకపోతే మీచేతకాని ముఖ్యమంత్రినా అనేది త్వరలోనే ప్రజలు నిర్ణయిస్తారు అని ఏద్దేవా చేశారు ఈ కార్య క్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు

ఉగాది మహోత్సవాలకు.. పటిష్ట బందోబస్తు

శ్రీశైలంప్రాజెక్టు ,మార్చి15,ప్రభాతవార్త :

శ్రీశైలంలో నేటి నుండి జరుగబోవు ఉగాది మహోత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్పి సునీల్‌శరణ్ స్పష్టం చేసారు.1800 మంది పోలీస్ సిబ్బంది విధులను నిర్వర్తించనున్నట్లు చెప్పారు.ఆదివారంనాడు బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టర్ అధికారులతో (సబ్‌ఇన్స్‌పెక్టర్ స్థాయి నుండి డిఎస్పి స్థాయి వరకు) సమావేశం ఏర్పాటు చేసి విధుల నిర్వహణపై పలు సూచనలు చేసారు.ఉగాది మహోత్సవాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు చేసారు.కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలని తెలిపారు.భక్తులకు అ సౌకర్యం కలుగకుండా విధులను నిర్వర్తించాలని పేర్కున్నారు. క్యూలైన్ కంపార్టుమెంట్లలోని భక్తులందరు సంయ మనం పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్.యుగంధర్‌బాబు,ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, ఒకటవ పట్టణ సిఐ జీవన్ గంగనాడ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిది



కొత్తపల్లి, మార్చి 15, ప్రభాతవార్తః

అపదలో ఉన్న పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిందని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన మంగళవారం మండలంలో అయా గ్రామాల లబ్దిదారులకు రూ.1,42,403ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. నాగంపల్లి గ్రామానికి చెందిన బడికల చిన్న మస్తాన్‌కు రూ.52,641లు, ఎర్రమఠం గ్రామానికి చెందిన బద్దుల మహేశ్వరయ్యకు రూ.48,162లు, నందికుంట గ్రామానికి చెందిన దీపకకు రూ.41,600లు అయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డుస్థాయిలో సిఎం సహాయ నిధి చెక్కులు అందించామన్నారు. నిరుపేదలకు అనేక రకాలుగా ఆర్థికంగా ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్రయాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, క్లోస్టర్ ఇంచార్జీ అమర్నాథ్‌యాదవ్, టీడీపీ మండల నాయకులు దుద్యాల మహమ్మద్ రఫీ. జహరుల్లా, మోహన్‌యాదవ్, నాగంపల్లి మద్దిలేటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో పాటెత్తిన కన్నడిగులు

మహానంది, మార్చి 15, ప్రభాతవార్తః

మహానంది పుణ్యక్షేత్రంలో కన్నడిగులు పోటెత్తారు. ఉగాది పర్వదినం సందర ర్భంగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారిని దరి శించుకున్నారు. అంతకుముందు కోనేరులో పుణ్యస్నానాలు అచరించి దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్ల ద్వారా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కన్నడ భక్తులకు దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు ఏఈవో మధు ఆధ్వర్యంలో సూపరింటెండెంట్స్ శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వరరాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, సిబ్బంది నిరంతరంగా ఉచిత ప్రసాదాన్ని అందజేస్తున్నారు.

బనగానపల్లెలో ఘనంగా.. ఇఫ్తార్ విందు

మతసామరస్యం పెంపొందించడమే లక్ష్యం

: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె మార్చి 15 ప్రభాతవార్త:

పట్టణంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. మతసామ రస్యం పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మోలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ పరస్పర గౌరవంతో కలిసి మెలిసి జీవించాలనే సందే శాన్ని ఇఫ్తార్ విందు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లెలో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నేడు పట్టణంలోని జుమ్మా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఘనంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ

– మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధిః

పేద విద్యార్థులకు వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విదా ర్థులకు ప్లేట్ల పంపిణి కార్యక్రమం నిర్ వహించారు. కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో స్థాపించబడిన వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సమాజంలో విద్య, ఆరోగ్యం, బాలల భద్రత కోసం విశేష కృషిచేస్తుందన్నారు. ఇప్పటి వరకు ఈ సంస్థ ద్వారా 15 గ్రామాల్లో మొత్తం 2040 మంది పేద విద్యార్థులకు ప్లేట్లను పంపిణిచేయడం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి పేద ప్రజలకు, విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

అనాథ పిల్లలకు ఎస్ బి ఐ ఆర్థిక సహాయం

: ఎస్ బి ఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రీదేవి శెట్టి.

కర్నూల్ సిటీ, మార్చి 15, ప్రభాతవార్త :

అనాథ పిల్లలకు అవసరమైన వస్తు సామగ్రి కొనుగోలు కొరకు కర్నూల్,వెంకట రమణ కాలని లోని కీర్తన హ్యాపీ హోమ్ అను సంస్థ కు ఎస్ బి ఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రీదేవి శెట్టి గారు రెండు లక్షల యాభై వేల చెక్ ను సంస్థ ఆర్గనైజర్ విజయ్ కుమార్ కి అందచేశారు. ప్రతి సంవత్సరం ఎస్ బి ఐ నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాల లో భాగంగా కర్నూల్ రీజన్ తరుపున హైదరాబాద్ లోకల్ హెడ్ ఆఫీస్ నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అనాథ పిల్లలకు అవసరమైన కంప్యూటర్, ఐరన్ బీరువాలు, వాషింగ్ మెషీన్,కూలర్లు, లాంటి అవసరమైన వస్తువుల కొరకు ఈ చెక్ ను అందచేశారు. ఇందులో భాగంగా కర్నూల్ ఏఓ ఆఫీస్, డిజిఎం హేమ గారు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో మేము కూడా పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయటానికి సహకరించిన అందరికీ కర్నూల్ లేడీస్ క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు, కర్నూల్ ఆర్ బి ఓ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు మంత్రి ఫరూక్ ఇఫ్తారు విందు

నంద్యాల, మార్చి 15,ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ముస్లింసంక్షేమ శాఖ మంత్రతి యన్‌యండి ఫరూక్ ప్రభుత్వం తరుపున అదివారము ముస్లిం సోదరులకుఇప్తారు విందు ఇచ్చారు. ఈ ఇప్తారు ప్రభుత్వం తరుపున నంద్యాల పట్టణంలోని మున్సుపల్ టౌన్‌హాలు నందు ఏర్పాట్లు చేశారు. ఈ విందుకు ముస్లిం సోదరులే కాకుండా జిల్లా కలెక్టరు రాజకుమారి, మున్సుపల్ కమీషనరు బండిశేషన్న, పోలీసులు అదికారులు నంద్యాల నియోజక తహశీలుదారు సత్యశ్రీనివాసులు అలాగే ఇతర అదికారులు పాల్గొన్నారు. ఇఫ్తారుకు హాజరైన అదికారులు కూడా ప్రార్థనలో పాల్గొని ముస్లిం అచారము ప్రకారము టోపిలు దరించి ప్రార్థనలో ముస్లిం సోదరులతో పాటు వారు ఎంతో భక్తితో అల్లాను ప్రార్థతించారు.

పట్టణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

: ఐదు హోటళ్లలో గ్యాస్ సిలిండర్లు సీజ్

బనగానపల్లె మార్చి 15 ప్రభాతవార్త:

పట్టణంలో ఆదివారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు హోటళ్లలో గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పరిశీలన చేశారు. తనిఖీలలో భాగంగా ఆర్ఆర్ హోటల్, ఏవన్ హోటల్, వెంకట సాయి కుకింగ్ హోటల్, ఇర్ఫాన్ మిల్క్ పాయింట్, టెంటింగ్ టీ హోటల్ అనే ఐదు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను గుర్తించి వాటిని సీజ్ చేసి సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారి ఏఈ శ్రీనివాసరావు మరియు ఎస్ఐ వెంకట ప్రసాద్ వెల్లడించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారులు, ఎస్ఐ వెంకట ప్రసాద్, విజిలెన్స్ అధికారి ఏఈ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది వీఆర్వో గోవిందప్ప, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.